# పాలన గాలికొదిలేసి రాజకీయాలు

## విషజ్వరాలతో రాష్ట్రం వణుకుతున్నా పట్టించుకోరా?

### మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్



హైదరాబాద్ పెన్ పవర్:పరిపాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయాలు చేయడం, ప్రతిపక్ష నాయకుల మీద బురద జల్లడానికే ప్రాధాన్యమిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్?రావు ఫైర్?అయ్యారు. డెంగ్యూ, మలేరియా, గన్యా వంటి విషజ్వరాలతో రాష్ట్రం వణుకుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేకపోవడం శోచనీయమని అన్నారు. 'డెంగ్యూ జ్వరాల - మిగతా 2లో...

పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 22 ఆగస్టు 2024 పేజీలు 8

అడవిలో ఒక గ్రామం, ఐదవ తరగతి తర్వాత హైస్కూల్‌కి వెళ్ళాలన్నా 4 కిలోమీటర్లు నడవాల్సిందే.. చదువుకోవడానికి వేరే దగ్గరలో పాఠశాల లేకపోవడంతో..! అతి చిన్న వయసులోనే తల్లిదండ్రులను వదిలి చదువుకోసం దూరప్రాంతానికి వెళ్ళాల్సిన పేదరికం..! ఎలాగోలా ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ద్వారా సీటు సంపాదించింది.. ఐదవ తరగతి అంటే అప్పటికీ పసి ప్రాయమే.. అయినా లెక్కచేయలేదు, చదువే ప్రధానంగా 6వ తరగతి నుండి తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ.. గిరిజన గురుకుల పాఠశాలలో, ఇతర కులాల విద్యార్థులకి అవకాశం కల్పించే స్థానాన్ని దక్కించుకుంది.. 6వ తరగతి ముగింపులో విద్యార్థిని తండ్రి ఆకస్మిక మరణం, ఆ ప్రతిభావంతురాలు అంజలికి మరింత కష్టాలను తెచ్చి పెట్టింది.. తండ్రి మరణం చదువుకు అడ్డురాకూడదని భావించి 10వ తరగతిలో "10 కి 10" ర్యాంకు సాధించిన ఆ చదువుల తల్లి దిక్కుతోచని స్థితిలో ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తోంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 21:




మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కోనాపూర్‌లో విద్యార్థి అంజలి ఇల్లు..

# తండ్రి లేడు... చదువుకునే మార్గం లేదు

## ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదవతరగతి "10 కి 10" సాధించింది..

విద్యార్థిని కుందెనపల్లి అంజలి.. పదవతరగతి 10/10..



ఆగష్టు 15న అంజలికి కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని ఎమ్మెల్యే అందజేస్తున్న దృశ్యం..

- పేదరికంలో పుట్టినా చదువుల్లో తిరుగులేని ప్రతిభ కనబరిచింది..
- ట్రిపుల్ ఐటీలో సీట్ వచ్చినా ఫీజు కట్టలేని దీనస్థితి..
- ఆదుకునే వారు లేక ఆగిన ప్రతిభావంతురాలి చదువు..
- ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న చదువుల తల్లి..

-2లో

గురుకుల పాఠశాల ఆవరణలో అంజలి ఫోటో మొదటి వరుసలో..




## యువతకు ఆదర్శం తులసిరెడ్డి:కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..



- పర్వత శిఖరాలు అధిరోహించిన భౌరంపేట్ యువకుడికి కౌన్సిలర్ ఘన సత్కారం..
- ఐరోపా ఖండంలో 5642 మీటర్ల ఎత్తయిన మౌంట్ ఎల్బర్స్ శిఖరాన్ని అధిరోహించిన తులసిరెడ్డి..
- 78వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు..


-4లో

## ఎన్‌హెచ్-44రోడ్డు విస్తీర్ణం పనులు.. వేగవంతం చేయండి

### సంబంధిత అధికారులతో కలెక్టర్ గౌతమ్ సమీక్షా సమావేశం..


- ఆక్రమణలను తొలగించేందుకు సమన్వయంతో వ్యవహరించాలి..
- అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుమతులను పరిశీలించమని కలెక్టర్ ఆదేశం..
- విద్యుత్ టవర్స్, డ్రైయిన్లు, పైప్ లైన్స్ పనులకు ఆటంకం కలుగకుండా చూసుకోవాలి..

-5లో



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# తండ్రి లేడు.. చదువుకునే మార్గం లేదు..



| Hall Ticket No | 2410102444 |
|---|---|
| Name | KUNDANAPELLY ANJALI |
| District Name | MAHABUBABAD |
| Ph_Desc | |
| Grade | 10.0 |
| Result | PASSED |

| Subject | Int Grd | Ext Grd | Grade | Points |
|---|---|---|---|---|
| Language - I | A1 | A1 | A1 | 10 |
| Language - II | A1 | A1 | A1 | 10 |
| Language - III | A1 | A1 | A1 | 10 |
| Mathematics | A1 | A1 | A1 | 10 |
| Science | A1 | A2 | A1 | 10 |
| Social Studies | A1 | A1 | A1 | 10 |
| Oriental Language | | | | |
| Value Education & Life Skills | | | A+ | |

అంజలి గ్రేడ్ కార్డు..




- మొదటి పేజి తరువాయి

మారుమూల గ్రామం.. అందులోనూ అటవీ ప్రాంతం... ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని పదవ తరగతిలో 10 కి 10 గ్రేడ్ సాధించి ఔరా అనిపించింది. కానీ ఆ చిన్నారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒంగోలు "ట్రిపుల్ ఐటీ" కళాశాలలో తన ప్రతిభను చూసి 50 శాతం ఫీజు తగ్గించి సీటు వచ్చింది.. చదువుదామంటే ఆర్థిక పరిస్థితి ఎంత మాత్రం సహకరించడం లేదు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తోంది.. పేదరికంలో పుట్టిన ఈ అమ్మాయి చదువులో సరస్వతి. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులో చేర్పించినా మెరుగైన ప్రతిభ చూపుతూ వస్తుంది. తండ్రి మరణించడం, తల్లి సంపాదన మీదే కుటుంబం ఆధారపడి ఉండటంతో చాలీచాలని సంపాదన, పై చదువులకు ఫీజు కట్టలేని పరిస్థితి.. దీంతో వారికి లభించిన అవకాశాం ఎక్కడ చేజారి పోతుందోనని ఆ విద్యార్థిని తల్లి జ్యోతి కన్నీటి పర్యంతం మవుతుంది.. ఈ ఆగష్టు 15న కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని అంజలి అభినందన పత్రం కూడా అందుకుంది..

### వివరాల్లోకి వెళ్ళితే..

మహబుబబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, కోనాపురం గ్రామానికి చెందిన కుందెనపల్లి జ్యోతి. వెంకటనర్సయ్య దంపతులకు ఇద్దరు పిల్లలు. కుమారుడు సాయికుమార్, కూతురు అంజలి..! కూతురిని మహబూబాబాద్ సమీపంలోని కేసముద్రం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో చేర్పించారు.. అక్కడ అంజలి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివింది. అంజలి 6వ తరగతి చదువు తున్న సమయంలో అకస్మాత్తుగా తండ్రి మరణించండం, అంజలి కుటుంబం మరింత ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు.. అప్పటి నుండి కుటుంబ భారం మొత్తం కూడా తల్లి జ్యోతి మీద ఆధారపడింది.. దీంతో ఊరు వదిలి తల్లి జ్యోతి వరంగల్ లోని హాస్టల్‌లో పనిచేస్తూ పిల్లలని చదివిస్తుంది. ఇటీవల 2023-2024 విద్యాసంవత్సరంలో వచ్చిన పదవతరగతి ఫలితాలలో అంజలి 10 కి 10 గ్రేడు సాదించింది. తండ్రి మరణించినప్పటికీ ఆ దుఃఖంలో ఉండి కూడ చదువు పైన ఉన్న ఇష్టంతో ఈ చిన్నారి ఇంతటి ఉత్తీర్ణతను సాధించడం పట్ల ఉపాధ్యాయులు, ఇరుగుపొరుగు వారు అంజలిని అభినందించారు. అంతేకాదు మహబుబబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని కూడా అందుకుంది.. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివి 10/10 కి సాదించినందుకు గాను ఆమెకు రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, ఒంగోలు ఐఐఐటిలో సీటు దొరకడం సంతోషపడాలో..! చదువుకోవడానికి స్థోమత లేక ఆగిపోవాలో అర్థకాని స్థితిలో..! ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తుంది.. కావున ఎవరైన సహృదయులు, విద్యాదాతలు తమ కుటుంబాన్ని ఆదుకొని అంజలికి ఒంగోలులో పైచదువులు చదువుకోవడానికి సహకరిస్తారని ఈ కుటుంబం ఆశగా ఎదురు చూస్తుంది.

**(సహకరించదలిచిన వారు తల్లి జ్యోతి ఫోన్ పే వివరాలు: 6309732254)..**

## పాలన గాలికొదిలేసి రాజకీయాలు

- మొదటి పేజి తరువాయి

బారినపడి 24 గంటల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. భుత్వ నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రజలకు శాపంగా మారుతున్నది. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ముందే ప్రభుత్వాన్ని హెచ్చరించాం. కానీ ప్రభుత్వం మా సూచనలను పెడచెవినపెట్టింది. సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే విష జ్వరాలు ఇంతగా విజృంభించేవి కావు. ఏటా వానాకాలం ప్రారంభంలోనే పారిశుధ్య చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. ముఖ్యమంత్రి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక్కనాడు కూడా సమీక్ష నిర్వహించలేదు.

మల నివారణకు గ్రామాలు, పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ లు చేపట్టలేదు. ఆస్పత్రుల్లో బెడ్లు దొరకని పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు' అని హరీశ్ రావు ట్వీట్?చేశారు.

# ఎమ్మెల్యేలకు రుణమాఫీలు.. సోషల్ మీడియాలో వైరల్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 21:** వడ్డించేవాడు మనోడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా మనకు కావాల్సినవి వస్తాయి అంటారు. ఇప్పుడు రుణమాఫీ సంగతి కూడా అలాగే ఉంది. అనర్హులంటూ రైతులకు రుణ మాఫీని దూరం చేస్తున్న రేవంత్ సర్కార్.. అయిన వారికి మాత్రం పైసా నష్టం లేకుండా చేస్తుంది. రుణమాఫీలో పేదోడి పొట్టగొడుతూ పెద్దోళ్ల గల్లాలు నింపుతోంది. ఇప్పటికే రాష్ట్ర రైతాంగం రుణమాఫీ కాలేదని రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే, పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసి తన విశాల హృదయాన్ని చాటుకుంది రేవంత్ సర్కార్. పేదల పక్షం అని చెప్పుకోవడం తప్ప చేతల్లో మాత్రం ఏం లేదన్న విమర్శలకు నిదర్శనంగా నిలుస్తోంది. బడా బాబులకు రుణమాఫీ చేస్తూ.. చిన్న సన్నకారు రైతులకు మొండి చేయి చూపిస్తోంది. పెద్ద పెద్ద బంగళాల్లో, మందీమార్బలం ఉండే ఎమ్మెల్యేలకు రుణ మాఫీ చేసిన ప్రభుత్వం సాదాసీదా రైతాంగాన్ని మాత్రం బ్యాంకుల చుట్టూ తిప్పిస్తోంది. సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు రుణమాఫీ అయ్యిందన్న వార్త సరికొత్త చర్చకు దారితీస్తుంది. ఈ జాబితాలో చాలా మంది అధికార ఎమ్మెల్యేలు ఉండటం విశేషం. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బున్నోళ్లకు రుణమాఫీ చేస్తూ, పేద, దిగువ మధ్యతరగతి రైతులకు అన్యాయం చేసిందని మండిపడుతున్నారు.తెలంగాణలో చాలా మంది రైతులు తమకు రుణమాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారు. రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు, నేతలకు మాత్రం రుణమాఫీ కావడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లాంటినేతలు ఈ జాబితాలో ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. తాండూరు డీసీసీబీ బ్యాంకులో ఆయనకు రూ. 1.50 లక్షల రుణం మాఫీ అయ్యింది. ఇక ఈ జాబితాలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం(రూ. 4,00,000), కవ్వంపల్లి సత్యనారాయణ(రూ. 1,27, 119), వేముల వీరేశం(రూ. 1,20,000), గండ్ర సత్య నారాయణ (రూ. 1,50,000), రాందాస్ మాలోత్ (రూ. 2,64,292), (రూ. 1,31,368), కోరం కనకయ్య(రూ. 2,ం 12,780) కూడా ఉన్నారు. వీరికి సంబంధించిన డాక్యుమెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఎమ్మెల్యేలకు రుణమాఫీ నేపథ్యంలో రేవంత్ సర్కార్ రుణమాఫీ చేసింది రైతుల కోసమా, లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసమా అన్న ప్రచారం జరుగుతోంది. రాజకీయ పలుకుబడి ఉన్న ఆసాములకు కూడా రుణమాఫీ అవుతోంది కానీ, తమకు మాత్రం కావడం లేదని రైతులు వాపోతున్నారు. అనర్హులుగా తమను జాబితాలో తొలగించిన ప్రభుత్వం? ట్యాక్సులు కట్టగల, డబ్బు, దస్కమున్న ఈ పెద్దలకు ఎలా రుణమాఫీ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. తమను మాత్రం బ్యాంకుల చుట్టూ తిప్పుతూ, వ్యవసాయ అధికారుల దగ్గరకు వెళ్లమనే చెప్పే ప్రభుత్వం వాళ్లకు ఎలా చేస్తుందని నిలదీస్తున్నారు.



మల్లంపేట్ కత్వ చెరువులోకి వచ్చే కట్టుకాలువ పునరుద్దరణ పనులు..

# కత్వ చెరువు కట్టుకాలువ.. పునరుద్ధరణ



ఓఆర్ఆర్ రింగ్‌రోడ్డు పనులు..

## "పెన్ పవర్" కథనంతో స్పందించిన ఓఆర్ఆర్ సిబ్బంది..

- మల్లంపేట్ కత్వ చెరువుకు వచ్చే కట్టుకాలువ నీళ్ళకు అడ్డంగా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పనులు..
- సమస్యను "పెన్ పవర్" దృష్టికి తీసుకొచ్చిన బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు..
- బుధవారం 'పెన్ పవర్' దినపత్రికలో "కట్టుకాలువలు పునరుద్ధరించండి" అన్న శీర్షికతో వార్తా కథనం..
- స్పందించిన ఔటర్ రింగ్‌రోడ్డు సిబ్బంది.. వెంటనే భారీ ఇటాచ్చీతో కట్టుకాలువ తవ్వకాల పనులు..!
- బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు, స్థానికుల సమక్షంలోనే పైపులైన్ వేస్తున్న ఓఆర్ఆర్ సిబ్బంది..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 21:** మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం మల్లంపేట్ "కత్వ చెరువు లేక్ఐడి నెం. 2830" చెరువుకు..! పై చెరువుల నుండి వచ్చే వరద నీటి కట్టుకాలువ పునరుద్దరణ పనుల్లో భాగంగా ఔటర్ రింగ్‌రోడ్డు సిబ్బంది బుధవారం పైపులైన్ వేశారు.. బీజేపీ నేత ఫిర్యాదుతో "పెన్ పవర్" దినపత్రికలో బుధవారం "కట్టుకాలువను.. పునరుద్దరించండి" అన్నశీర్శికతో వార్తని ప్రచురించగా.. ఔటర్ రింగ్‌రోడ్డు సిబ్బంది వెంటనే స్పందించారు.. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ మల్లంపేట్ కత్వ చెరువులోకి వరదనీరు రాకపోవడంతో..! మంగళవారం మల్లంపేట్ కు చెందిన బీజేపీ నాయకుడు ఎంబరి ఆంజనేయులును మల్లంపేట్ మత్స్యకారుల సంఘం సభ్యుల చర్చించారు.. కట్టుకాలువ సర్వీస్ రోడ్డులో మూసివేయబడిందని,వెంటనే పునరుద్దరించాలని కోరారు.. దీంతో బీజేపీ నేత మత్స్యకారులతో సమస్యను "పెన్ పవర్" దృష్టికి తీసుకురావడంతో.. బుధవారం పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనానికి రింగ్‌రోడ్డు సిబ్బంది స్పందించారని.. ప్రస్తుతానికి తాత్కాలికంగా పైపులైన్ ద్వారా కత్వ చెరువులోకి నీరు వెళ్ళే మార్గాన్ని పూర్తి చేశారని ఆంజనేయులు తెలిప.. తమ సమస్య పరిష్కారానికి సహకరించిన 'పెన్ పవర్' కి కృతజ్ఞతలు తెలిపారు.. కత్వ చెరువుపై సుమారు 25 కుటుంబాలు మత్స్యకారులు ఆధారపడి ఉన్నారని..! కట్టుకాలువను పునరుద్దరించకపోతే నీరులేక, చాపలు మృత్యువాత పడుతాయని బీజేపీ నేత ఆంజనేయులు తెలిపారు..

### మండలంలో చెరువుల.. కట్టుకాలువలు, తూము నాలాలు సమస్య..

బుధవారం బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్ "పెన్ పవర్"తో మాట్లాడుతూ.. మల్లంపేట్ కత్వ చెరువు కట్టుకాలువ సమస్య తాత్కాలికంగా పరిష్కారం అయిందని, కృతజ్ఞతలు తెలిపారు.. మండలంలోని పలు చెరువులకు కబ్జాదారుల బెడద ఉందని ఆరోపించారు.. ముఖ్యంగా కట్టుకాలువలు, తూము నాలాలు కబ్జాకు గురై పరిసరాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. కట్టుకాలువల సమస్యతో పాటు, తూము నాలాలు కాంక్రీట్‌తో మూసేసీ..! సదరు నాలా స్థలాలు కబ్జా చేశారని, చాలా చెరువులకు కట్టుకాలువల నిర్వహణ లేక పూడ్చుకు పోయాయనవి కూడా ఉన్నాయని ఆంజనేయులు పెన్ పవర్ దృష్టికి తీసుకొచ్చారు..

- మిగతా 4లో...



బీజేపీ నేత ఆంజనేయులు ఆధ్వర్యంలో పనులు చేస్తున్న ఓఆర్ఆర్ సిబ్బంది..



# కత్వ చెరువు కట్టుకాలువ.. పునరుద్దరణ..


పెన్ పవర్

4 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP పెన్ పవర్ 21 బుధవారం, ఆగస్టు 2024

కట్టు కాలువలు పునరుద్ధరించండి..

నాళాలకు అడ్డంగా ఓఆర్ఆర్ సర్వీసు రోడ్లు..

ఎండిపోయిన నాలాలను ఆక్రమిస్తున్న భూ బకాసురులు..

నాలాలను పునరుద్ధరించాలంటూ మల్లంపేట గ్రామస్థుల వినతి..

దుండిగల్, పెన్ పవర్, ఆగస్టు 20: ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా సర్వీస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అలుగులు నాలాలను సైతం మూసివేయడంతో చెరువులకు వెళ్లే అలుగులు కాస్త మూసుకుపోయాయి. ఈ అలుగులు, నాలాల వద్ద పైపులు వేసి సర్వీసు రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో పలు చోట్ల కట్టు కాలువలు మూసి వేయబడ్డాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు చెరువుల్లోకి చేరకుండా ఎక్కడకక్కడే నిలిచిపోతున్నాయి.. ఇందులో భాగంగా మల్లంపేట కత్వచెరువుకు కూడా ఎగువ నుండి వచ్చే అలుగు మరియు నాలా ఔటర్ రింగ్ రోడ్ పక్కన సర్వీస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా వీటిని మూసివేశారని, ఐదు కిలోమీటర్ల నుండి కట్టు కాలువ నీళ్లు రింగ్ రోడ్ నుండి పక్క దారిలో వెళ్తున్నాయని మల్లంపేట గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై మంగళవారం దుండిగల్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా, చెరువుకు నీరు చేరే కాలువలకు సర్వీస్ రోడ్డుకు అడ్డంగా మట్టి ఉన్నందున నీళ్ళు పక్కకు వెళ్ళిపోతున్నాయని, వర్షపు నీరు కత్వచెరువులోకి చేరే మార్గం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.. కట్టుకాలువలు పునరుద్ధరించి తద్వారా నీళ్ల కత్వ చెరువులోకి వెళ్లే మార్గం చూపాలని కోరారు..

epaperpenpower.in
21 Aug 2024 - Page 4

## కట్టుకాలువల నిర్వహణ లేదు..! తూము నాలాలు మూసేసీ దుర్గంధంగా చెరువులు..

చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా నీటిపారుదల శాఖ..! కస్టోడియన్‌గా రెవెన్యూ శాఖ ఉన్నప్పటికీ.. దొందూ దొందే అని చెప్పవచ్చు.. అసలు చెరువులు కాపాడే ఉద్దేశంతోనే సంబంధిత అధికారుల విధులు నిర్వర్తిస్తున్నారా..? లేక కబ్జాదారులను సమర్ధించే విధంగానే విధులు నిర్వర్తిస్తున్నారా..? అంటే రెండవది సరైనదని ఆరోపిస్తున్నారు.. చెరువుల ఆక్రమణలపై హైడ్రా చర్యలతో అధికారుల నిర్లక్ష్యమేనని స్పష్టమవుతుంది.. నీటి నిలువలకు చెరువులు ఉంటే సరిపోతుందా..? చెరువుల్లోకి నీరుచేరాలంటే ప్రతి సంవత్సరం కట్టుకాలువల నిర్వహణ తప్పనిసరి..! కొంత నీరు అలుగుల ద్వారా వచ్చిచేరాలి..! మరికొంత నీరు చెరువు తూము నాలా ద్వారా బయటకు పంపించాలి.. ఈ ప్రక్రియతో చెరువులు శుభ్రంగా ఉంటాయి.. దీంతో పరిసరాల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.. ఈరెండింటిని పక్కనపెట్టి, అధికారికంగా అక్రమార్కులకు చెరువులు కట్టబెట్టేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. వాటిని సక్రమం చేసేందుకే "ఆపరేషన్ హైడ్రా"ను తెలంగాణ ప్రభుత్వం రంగంలోకి దింపింది..

### కబ్జాల కోసమే కట్టుకాలువలు, తూము కాలువలు మూసివేత..

దుండిగల్ గండిమైసమ్మ మండలంలోని పలు చెరువుల్లోకి నీరు రాకుండా కట్టుకాలువలను పథకం ప్రకారం మూసేస్తున్నారని..! ఔట్‌ఫ్లో నీటికి అవకాశం లేకుండా, చెరువు తూము కాలువలను కాంక్రీట్‌తో మూసేయడంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.. మత్స్యకారులు చాపలు పెంచాలన్నా.. ఆరోగ్య కరమైన చేపలు విక్రయించాలన్నా చెరువులో కొత్తనీరు వచ్చినా పాతనీరు బయటకు వెళ్ళేమార్గం ఉండాలి.. అందుకే కట్టుకాలువల ద్వారా చెరువులోకి నీరు చేరగా..! తూముకాలువ ద్వారా బయటకు నీరు వెళ్ళాలి.. కానీ రెవెన్యూ, ఇరిగేషన్, పర్యవేక్షణా లేమితో చెరువులు కబ్జాలకు గురవుతున్నాయి.. కబ్జాదారుల చెరలో కొన్ని కట్టుకాలువలు ఉండాగా..! మరికొన్ని చెరువుల తూములో కాంక్రీట్‌తో మూసేశారు.. దీంతో తూము కాలువకు చెందిన స్థలాలు కబ్జాచేసి విల్లాలు కూడా నిర్మించారు..

# యువతకు ఆదర్శం తులసిరెడ్డి:కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..



ఐరోపా ఖండంలో ఎత్తైన పర్వతంపై మన జాతీయ జెండాను ఎగురవేసిన తులసి రెడ్డి..

- పర్వత శిఖరాలు అధిరోహించిన భౌరంపేట్ యువకుడికి కౌన్సిలర్ ఘన సత్కారం..
- ఐరోపా ఖండంలో 5642 మీటర్ల ఎత్తయిన మౌంట్ ఎల్బర్స్ శిఖరాన్ని అధిరోహించిన తులసిరెడ్డి..
- 78వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు..



బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన తులసి రెడ్డి..





**దుండిగల్, పెన్ పవర్, ఆగస్టు 21:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ లోని భౌరంపేట్ గ్రామ యువకుడు పల్పునూరి తులసిరెడ్డి ప్రపచంలోని ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ నెల 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐరోపా ఖండంలోని 5642 మీటర్ల ఎత్తయిన మౌంట్ ఎల్బర్స్ శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి బుధవారం భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.. తాను అధిరోహించిన పర్వత శిఖరాల గురించి వివరించారు. తులసిరెడ్డిని కౌన్సిలర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని శిఖరాలను అధిరోహించి యువతకు ఆదర్శంగా నిలవాలని, అలాగే మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఎత్తయిన పర్వతాలను అధిరోహించాలంటే ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడమే. దాని కోసం ఎన్నో రోజుల కఠిన శిక్షణ పొంది ఉండాలన్నారు.

భౌరంపేట్ గ్రామానికి చెందిన తులసిరెడ్డి 2016 లో తన గ్రాడ్యుయేషన్ అనంతరం పర్వత శిఖరాలను అధిరోహించాలని ఆసక్తితో అప్పటి నుండి శిక్షణ పొంది మొదటి సారిగా 2022 లో ఆసియా ఖండం, భారతదేశం లోని లడఖ్ లో 3610 మీటర్ల ఎత్తయిన స్టాక్ కాంగ్రి పర్వతాన్ని అధిరోహించారు. అదే స్ఫూర్తితో 2023 సంవత్సరంలో కాశ్మీర్ లోని 4190 మీటర్ల ఎత్తయిన గగ్రేట్ లేక్స్ ను మరియు ఆఫ్రికా ఖండంలో 5859 మీటర్ల ఎత్తయిన ఖిల్లిమంజారో పర్వతాన్ని అధిరోహించి తన సత్తా చాటారు

# ఎన్‌హెచ్-44రోడ్డు విస్తీర్ణం పనులు.. వేగవంతం చేయండి

## సంబంధిత అధికారులతో కలెక్టర్ గౌతమ్ సమీక్షా సమావేశం..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- ఆక్రమణలను తొలగించేందుకు సమన్వయంతో వ్యవహరించాలి..
- అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుమతులను పరిశీలించమని కలెక్టర్ ఆదేశం..
- విద్యుత్ టవర్స్, డ్రెయిన్లు, పైప్ లైన్స్ పనులకు ఆటంకం కలుగకుండా చూసుకోవాలి..



సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



సంబంధిత అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ సమావేశం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 21:**
జాతీయ రహదారి ఎన్‌హెచ్-44 రోడ్డు విస్తీర్ణంలో భాగంగా బోయిన్ పల్లి నుండి మేడ్చల్ వరకు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో, నిర్మిస్తున్న రోడ్డు పనుల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు, సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు.. బోయిన్ పల్లి నుండి మేడ్చల్ వరకు నిర్మిస్తున్న 6 లైన్‌ల రోడ్డు విస్తీర్ణం పనులపై బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టరు గౌతం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తీర్ణంలో ఎదురవుతున్న సమస్యల గురించి ప్రాజెక్టు డైరెక్టరును అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తీర్ణంలో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుమతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారికి సూచించారు.. అండర్ పాస్ స్లిప్ రోడ్ పనులు, విద్యుత్ టవర్స్, డ్రెయిన్లు, పైప్ లైన్స్ పనులకు ఆటంకం కలుగకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తొందరగా ఇతర స్థలాలో అవార్డులు క్లియరెన్స్ కు చర్యలు తీసుకోవాల్సిందిగా మరియు మ్యుటేషన్ చెల్లింపు జరిగిన స్థలాలు అప్పగించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎఐ. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీఓలు ఉపేందర్, శ్యాంప్రకాష్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇస్లామిక్ దేశంగా మారుతున్న స్వీడన్

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ ఆగస్టు 21:**
తమ దేశంలో ఉపాధి లేనప్పుడు? ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నప్పుడు, యుద్ధాలు జరుగుతున్నప్పుడు పొరుగు దేశాలకు వలసలు వెళ్లడం ప్రపంచంలో సర్వ సాధారణంగా మారింది. ఎక్కువ మంది విద్య, ఉద్యోగాల కోసం వలస వెళుతన్న దేశం అమెరికా. అగ్రరాజ్యానికి పొరుగు దేశాల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి ఏటా లక్షల మంది వలస వస్తుంటారు. వలసల నియంత్రణకు అమెరికా కూడా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు హెచ్1బీ వీసా ఉన్నవారినే అనుమతిస్తోంది. అయితే పొరుగున్న ఉన్న బ్రెజిల్, స్వీడన్ నుంచి ఎక్కువ మంది అక్రమంగా దేశంలోకి వలస వస్తున్నారు. వలసల సమస్య కూడా ఆ దేశ ఎన్నికల్లో ప్రభావం చూపుతుంది. ఇదిలా ఉంటే.. స్వీడన్ వాసులు ఎక్కువగా అమెరికా వంటి దేశాలకు వలస వెళుతుండగా.. శరణార్థులు మాత్రం స్వీడన్‌ను తమకు ఇష్టమైన గమ్యస్థానంగా మార్చుకున్నారు. దీంతో శరణార్థుల సంఖ్య ఏటేటా స్వీడర్‌లో భారీగా పెరుఉతోంది. స్వీడన్‌లో శరణార్థులు 20 లక్షలకుపైనే ఉంది. ఇది స్వీడన్ మొత్తం జనాభాలో ఐదో వంతు. అంటే 20% మరోవైపు తమ దేశం విడిచి వెళ్లేందుకు స్వీడిష్ ప్రభుత్వం డబ్బు చెల్లిస్తోంది. దీంతో స్వీడన్‌లోని స్థానిక పౌరులు అమెరికా వంటి దేశాలకు వలస వెళు



_న్నారు. అయితే, స్వీడన్ జనాభా మాత్రం పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం ముస్లిం శరణార్థులు. ఏటా ముస్లిం శరణార్థులు వేల మంది స్వీడన్‌కు వస్తున్నారు. దీంతో త్వరలోనే స్వీడన్ జనాభాను ముస్లిం శరణార్థులు మించిపోయినా ఆశ్చర్యం లేదు.స్వీడన్‌లో పెరుగుతున్న శరణార్థుల జనాభాను నియంత్రించేందుకు అక్కడి ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించింది. సిరియా, సోమాలియా, ఇరాన్ మరియు ఇరాక్ వంటి ఇస్లామిక్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లింలు ఇక్కడ నివసిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో స్వీడన్‌లో అనేక హింసాత్మక సంఘటనలు జరిగాయి. గతేడాది 348 కాల్పుల ఘటనలు జరిగాయి. ఈ దాడిలో 52 మంది చనిపోయారు. ఇందుకు శరణార్థులే కారణమని చెబుతున్నారు. ఈ దేశానికి 1990 నుంచి శరణార్థుల రాక మొదలైంది. మొదట్లో పెద్దగా పట్టించుకోలేదు. కానీ, ఇప్పుడు శరణార్థులే అసలు జనాభాగా మారిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో వారిని నియంత్రించేందుకు 2022 అక్టోబర్‌లో ఏర్పడిన ఉల్ఫ్ క్రిస్టర్సన్ ప్రభుత్వం శరణార్థుల నియంత్రణ చర్యలు చేపట్టింది. నేషనలిస్ట్ స్వీదన డెమొక్రాట్స్ పార్టీ కూడా ఆయనకు మద్దతు ఇస్తుంది. ఈ పార్టీ శరణార్థులకు వ్యతిరేకం, శరణార్థులు దేశ సంస్కృతిక కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు..ఇదిలా ఉంటే.. శరణార్థుల భారం తగ్గించుకునేందుకు స్వీడన్ ప్రభుత్వం ఆ దేశం విడిచి వెళ్లే వారికి రూ.80 వేలు ఇస్తుంది. స్వీడన్ మంత్రి మరియా స్ట్రీన్గార్డ్ చేసిన కొత్త ప్రతిపాదన ప్రకారం, స్వీడన్ సంస్కృతిని ఇష్టపడని లేదా అంగీకరించని వాడు స్వీడిష్‌ను విడిచి పెట్టవచ్చు. స్వీడన్ పౌరులు, దేశం విడిచి వెళితే, ప్రభుత్వం వారికి 80 వేలు మరియు అద్దె ఇస్తుంది. ఈ డబ్బు దేశం విడిచి వెళ్లే ముందు ఒక్కసారి మాత్రమే ఇవ్వబడుతుంది. దేశం విడిచి వెళ్లే వారికి ఇచ్చే డబ్బును రూ.12 లక్షలకు పెంచాలనే ఆలోచన ఉంది. అయితే దీనిపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దేశం విడిచి వెళ్లి వారికి ఎక్కువ జీతం ఇస్తే స్వీడిష్ ప్రజలు ఇష్టపడరు' అనే సందేశం పంపుతుందని ప్రభుత్వం పేర్కొంది.

# జార్ఖండ్ రాజకీయాల్లో కీలక పరిణామం

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ ఆగస్టు 21:** జార్ఖండ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ సీఎం, జేఎంఎం సీనియర్ నాయకుడు చంపై సోరెన్ పార్టీ మారుతున్నట్లుగా వార్తలు బయటకు వచ్చాయి. అయితే ఆయన కొందరు ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ కీలక నాయకులతో మంతనాలు జరిపినట్లు తెలుస్తున్నది. ఆయన వెంట ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఆయన ఇందుకు సంబంధించి ఒక పోస్ట్ కూడా సోషల్ మీడియాలో పెట్టారు. అయితే జార్ఖండ్ లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం పడిపోతుందా..? ఎంతమంది ఎమ్మెల్యేలు చంపై వెంట బీజేపీలోకి వెళ్తున్నారనే విషయంపై మాత్రం స్పష్టత లేదు. అయితే బీజేపీ ప్రయత్నాలను మాత్రం సీఎం హేమంత్ సోరెన్ ఖండించారు. బీజేపీ శిఖండి రాజకీయాలు చేస్తుందంటూ మండిపడ్డారు. ఢిల్లీలో పరిణామాలను ఆయన నిశితంగా పరిశీలిస్తున్నారు. ఎమ్మెల్యేలందరూ తనతో టచ్ లో ఉండాలని ఆదేశించారు. పార్టీ కీలక నేతలతో ఆయన మంతనాలు జరుపుతున్నారు. చంపై వెంట వెళ్లిన ఎమ్మెల్యేల వివరాలపై ఆరా తీస్తున్నారు. అయితే చంపై బయటకు వెళ్తే ప్రభుత్వం మారుతుందా..? అసలు జేఎంఎం ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలు



ఎందరు అనే వివరాలు తెలుసుకుందాం. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం 82 మంది సభ్యులున్నారు. వారిలో 81 మంది ప్రత్యక్షంగా , మరొకరు నామినేటెడ్ గా ఎన్నికవుతారు. ఇందులో జేఎంఎం కు 27 మది, కాంగ్రెస్ కు 17, ఆర్జేడీకి 1, కమ్యూనిస్ట్ పార్టీ కి ఒక ఎమ్మెల్యే ఉన్నారు. ఇక బీజేపీకి 24. ముగ్గురు ఏజేఎస్ యూ, ఎన్సీపీకి ఒకరు, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు.

ఇక 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.. అసెంబ్లీ సభ్యుల సంఖ్య 77కి పడిపోయింది. ఇందులో మెజార్టీకి 39 మంది మద్దతుల అవసరం. ప్రస్తుత ప్రభుత్వానికి 45 మంది సభ్యుల సపోర్ట్ ఉంది. ఇందులో చంపై వెంట ఆరుగురు వెళ్తే ఈ సంఖ్య 38కి పడిపోతుంది. దీంతో జేఎంఎం ప్రభుత్వం మైనార్టీలో పడిపోతుంది. ఇక చంపై వెంట ఏడుగురు బయటకు వెళ్తే.. వారి సభ్యత్వాన్ని రద్దు చేయడం ద్వారా ప్రభుత్వాన్ని కాపాడుకునే అవకాశం హేమంత్ సోరెన్ కు ఉంది. వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తే అసెంబ్లీ పూర్తి బలం 70 కి పడిపోతుంది. దీంతో మెజార్టీ సంఖ్య 36కి పడిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వాన్ని కాపాడుకునే వీలు హేమంత్ సోరెన్ కు ఉంది. మరోవైపు బీజేపీ అవిశ్వాస తీర్మానం పెడితే పరిస్థితి ఎలా ఉంటుందనే దానిపై చర్చ నడుస్తున్నది. అయితే, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒకసారి అవిశ్వాస తీర్మానం పెట్టారు. నాడు సీఎం గా ఉన్న చంపై సోరెన్ అందులో నెగ్గారు. మరి ఆరు నెలల్లోనే మరోసారి అవిశ్వాస తీర్మానం పెట్టడంపై కొంత అనుమానాలు ఉన్నాయి. కాగా, చంపై వెంట ఎమ్మెల్యేల సంఖ్య ఎంత అనే దానిపైనే ఇప్పుడు హేమంత్ సోరెన్ భవితవ్యం ఆధారపడి ఉంది. అయితే ఆయన ప్రస్తుతం పరిస్థితులను చక్కదిద్దే పనిలో పడ్డారు. ఇక చంపైని బీజేపీలోకి ఆహ్వానిస్తూ కేంద్ర మంత్రి జీతన్ రాయ్ మాంఝీ ఒక పోస్ట్ పెట్టారు. చంపై నువ్ పులివి.. నీకు మా కూటమిలోకి ఆహ్వానం అంటూ స్వాగతం పలికారు. అయితే ఇప్పుడు చంపై పెట్టిన పోస్టుపైనే అందరి దృష్టి నెలకొంది. 'ముఖ్యమంత్రి గా ఉండగా నా కార్యక్రమాలను రద్దు చేశారు. నన్ను రాజీనామా చేయమన్నారు. నా ఆత్మగౌరవం దెబ్బతినేలా ప్రవర్తించారు. జీవితాన్ని ధారబోసిన పార్టీలో నా ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. నా జీవితంలో కొత్త అధ్యాయం మొదలైందని భావిస్తున్నా. నా ఈ ప్రయాణంలో ప్రత్యామ్నాయ మార్గాలు ఉంటాయని అనుకుంటున్నా.. నాది వ్యక్తిగత పోరాటం.. ఇందులోకి జేఎంఎం నాయకులను లాగొద్దు అంటూ చెప్పుకొచ్చారు. చెమటోడ్చి నిర్మించుకున్న పార్టీకి అన్యాయం చేయాలని కలలో కూడా అనుకోలేదు. అలాంటి పరిస్థితులను కల్పించారు.. అంటూ రాసుకొచ్చారు.' ఈ నేపథ్యంలోనే చంపై ఇక పార్టీ మారడం ఖాయమని తెలుస్తున్నది.

# హైదరాబాద్ లో ఈవెన్ ఆడ్ నెంబర్..?

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 21:** హైదరాబాద్ నగరం అంటే అందరికీ ఇష్టమే. మంచి వాతావరణం. అన్ని మతాలు, కులాలు, రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకుని ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. హైదరాబాద్‌కు వచ్చామంటే బతకడం పెద్ద కష?టం కాదు. పేదల నుంచి ధనవంతుల వరకూ అనువైన నగరంగా హైదరాబాద్ కు పేరుంది. 1990 దశకం నుంచి హైదరాబాద్ నగరానికి ప్రజల తాకిడి పెరిగింది. అప్పటి వరకూ పెద్దగా హైదారాబాద్ రాని వాళ్లంతా ఉపాధి అవకాశాల కోసం ఈ సిటీకి చేరి ఎక్కడో ఒక చోట బతుకీడుస్తున్నారు. తమ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అధికారిక లెక్కల



ప్రకారం ఇప్పుడున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం మొత్తం 650 చదరపు కిలోమీటర్లుగా ఉంది. కానీ హైదరాబాద్ జనాభా ఇప్పటికే కోటి దాటింది. కోటి మందికి ఆశ్రయమిస్తున్న ఈ నగరంలో అన్ని రకాలు, వర్గాల వారికి అనువైన ప్రదేశంగా భావిస్తుంటారు. నెలకు ఐదు వేల రూపాయలు వచ్చే వారి నుంచి నెలకు ఐదు లక్షలు సంపాదించే వాళ్లు సయితం తమ స్టయిల్ లో బతికేందుకు అవసరమైన సిటీగా పేరుంది. పూరి గుడెసె నుంచి అధునాత భవంతుల్లో నివాసముంటున్న వారు ఇక్కడ ఉన్నారు. అన్ని రాష్ట్రాలకు చెందిన ఆహారం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అందుకే హైదరాబాద్ లో ఒకసారి ఉపాధి కోసం వచ్చిన వారు ఇక నగరాన్ని వదిలిపెట్టరనేది అంతే వాస్తవం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను రూపొందించారు. మెట్రో రైలు మార్గాన్ని నిర్మించారు. ఎంఎంటీఎస్ రైళ్లు ఉన్నాయి. కానీ నిత్యం ట్రాఫిక్ సమస్యలే. వర్షం పడినా.. పడకపోయినా.. ట్రాఫిక్ తిప్పలు మామూలు కావు. హైదరాబాద్ లో ఒకచోట నుంచి మరొకచోటకు ప్రయాణమంటే నరకాన్ని చవిచూడాల్సి వస్తుంది. రోడ్లు వెడల్పు చేసినా ఫలితం లేదు. ఫ్లై ఓవర్లు దాదాపు ఇరవై నుంచి ముప్పయి వరకూ ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో నిర్మించినా అంతే. గతంలో సోమవారం నుంచి శుక్రవారం వరకూ హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తేవి. కానీ ఇప్పుడు శని, ఆదివారాలు సెలవు దినాల్లో సయితం ట్రాఫిక్ సమస్య తలెత్తుతూనే ఉంది. సరి – బేసి విధానం... ట్రాఫిక్ పోలీసులు అనేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు పెడుతూ ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడానికి సిబ్బంది పడుతున్న కష్టం మాత్రం సత్ఫలితాలనివ్వడం లేదు. ఇన్ని సదుపాయాలున్నా ఎక్కువ మంది ప్రజలుసొంత వాహనాలను రోడ్లపైకి తెస్తుండటంతోనే ఈ సమస్య తలెత్తుతుందంటున్నారు. అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాన్ని కూడా ప్రజలు ఉపయోగ పడటం లేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ లో హైదరాబాద్ నగరంలో ప్రయాణం నరకంగా మారే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. ఢిల్లీ తరహాలోనే ట్రాఫిక్ ను నియంత్రించేందుక సరి – బేసి విధానాన్ని పాటిస్తే మంచిదన్న సూచనలు వినపడుతున్నాయి. వర్షాకాలం హైదరాబాద్ లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు పనిచేయకుండా వర్క్ ఫ్రం హోం చేసుకుంటే మంచిదన్న సలహాలు వినవస్తున్నాయి. లేకపోతే కిలోమీటరు ప్రయాణించాలంటే గంటపట్టే అవకాశముంది.

## ట్రాఫిక్ జాం... క్యాబ్ ల మోత



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 21:** రాజ్ ఆకుల అనే వ్యక్తి పని మీద ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన కార్యాలయానికి వెళ్లాలనుకున్నాడు. వర్షం పడుతున్నందున క్యాబ్ బుక్ చేసుకున్నాడు. ఆయన క్యాబ్ ఎక్కినప్పుడు ఫేర్ రీజనబుల్ గానే ఉంది. కానీ గమ్యానికి చేరుకునేసరికి మైండ్ బ్లాంక్ అయిపోయింది. బిల్లు రూ. 3100 చూపించింది. కట్టక తప్పదు కాబట్టి కట్టేశారు. రాజ్ ఆకుల ప్రయాణిస్తున్నప్పుడు వర్షం పడింది. ట్రాఫిక్ జామ్ అయింంది. ఈ కారణంగా బాగా ఆలస్యం అయింది. అయితే అంత మాత్రాన... ఒక్క సారే .. వందల నుంచి వేలకు బిల్లు తీసుకెళ్తారా అని ఆశ్చర్యపోయారు. కస్టమర్ కేర్‌ను సంప్రదిస్తే.. బిల్లింగ్‌లో ఎలాంటి పొరపాటు లేదని.. అది సరైన చార్జీనేనని స్పష్టం చేశారు. దీంతో ఇది కార్పొరేట్ లూఠీ అని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఉబెర్‌కు.. కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖకూ ట్యాగ్ చేశారు. రాజ్ ఆకుల ట్వీట్ కింద క్యాబులతో తాము పడిన బాధల్ని ఇతరులు పంచుకోవడం ప్రారంభించారు. క్యాబుల్ని తరచూ బుక్ చేసుకునేవారందరికీ ఇలాంటి అనుభవాలు ఉన్నాయని ఆ ట్వీట్ల రిప్లయ్‌లను చూస్తే అర్థమవుతుంది. గత వారం రోజులుగా రోజూ ఉదయం పూట ఎం.. మధ్యాహ్నం నుంచి వర్షం దంచి కొడుతోంది. ఆ వర్షాలుమామూలువి కావు. రోడ్లు బ్లాక్ అయిపోతున్నాయి. ఫలితంగా ట్రాఫిక్ జామ్ అయిపోయి వాహనాలు ఎక్కడివక్కడ ఆగిపోతున్నాయి. గంటల తరబి ముందుకు కదలడం లేదు. ఈ ట్రాఫిక్‌లో క్యాబ్ ఇరుక్కుపోతే.. డ్రైవర్లు దిలాసాగానే ఉంటున్నారు. కానీ ప్యాసింజర్లకు మాత్రం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కొన్ని ఏరియాల్లో క్యాబుల్లో వెళ్తున్న వారి జేబుకు చిల్లులు పడుతున్నాయి.

# రుణమాఫీ అందలేదా....

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. రుణమాఫీపై నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఫిర్యాదులను పరిష్కరిస్తారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లోని వ్యవసాయ శాఖాధికారుల కార్యాలయాల్లో ఏవోలు వాఅన్న దాతలకు అందుబాటులో ఉంటారు. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మండల వ్యవసాయ అధికారులే బాధ్యత వహిస్తారు.రైతుల నునంచి ఫిర్యాదులను తీసుకుని వాటిని క్రాప్ లోన్ వీవర్స్ పోర్టల్‌లో ఉన్న సమాచారంతో సరిపోలుస్తారు. అందులో ఉన్న వివరాలను రైతులకు అందచేస్తారు. దీని ద్వారా రైతుకు ఎందుకు రుణమాఫీ కాలేదో తెలిసిపోతుంది. సాంకేతిక కారణాలు కూడా తెలిసిపోతాయి.రైతులు ఎప్పుడు, ఎంత లోన్ తీసుకున్నారు, ఏ బ్యాంకు బ్రాం చిలో తీసుకున్నారనే వివరాలు అందులో ఉంటాయి. రైతు ఆధార్ కార్డు వివరాలు తప్పుగా ఉంటే రైతుల నుంచి ఆధార్ కార్డులను తీసుకుంటారు. వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తారు. ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలైన ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటివి కూడా అప్లోడ్ చేస్తారు.కుటుంబానికి ప్రత్యేకంగా రేషన్ కార్డు లేకపోతే రైతు కుటుంబం ఆధార్ కార్డులు తీసుకుంటారు. రైతుకు పాస్‌బుక్ లేకపోతే పట్టాదారు పాసుపుస్తకం వచ్చినా అప్లోడ్ చేయాలి. ఆధార్ కార్డులో ఉన్న పేరు, బ్యాంకు లోన్ ఖాతాలో ఉన్న పేరు ఒకేలా ఉండేలా చూసుకోవాలి. సవరణలు ఉంటే చేయాల్సి ఉంటుంది. రుణం



తీసుకున్న వారి ఆధార్ కార్డును పోర్టల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. అసలు, వడ్డీ మొత్తంతో సరిపోలకపోతే రైతు నుంచి దరఖాస్తును తీసుకుని వివరాలను నమోదు చేయాలి. వీటి నిర్ధారణ కోసం ఆ వివరాలను బ్యాంకులకు పంపుతారు.

రుణమాఫీ నిలిచిపోవడానికి కారణాలు ఇలా?.

దరఖాస్తు తలెత్తే సమస్యలకు వ్యవసాయ శాఖ పలు పరిష్కారాలను సూచించింది.

జీ. మీరు తీసుకున్న రుణ వివరాలు మరియు లావా దేవీల పత్రం

ఎ. 2 లక్షల పైన ఉన్న రుణ మొత్తం జమ చేసిన పత్రం

జీ. మీ కుటుంబ సభ్యుల ఆధార్ నంబర్ నకలు

ఎ. బ్యాంకు రుణ అకౌంట్ నకలు

ఇ. మీకు సంబంధించిన ధృవీకరణ పత్రం అయిన ఓటర్ ఐడి లేదా పాన్ కార్డు లేదా ఏదైనా సంబంధిత పత్రం

3.నో డేటా ఫౌండ్

జీ.కుటుంబ సభ్యులు అయిన భార్య భర్త మరియు పిల్లల ఆధార్ జిరాక్స్ కాపీలు

ఎ. సంబంధిత బ్యాంక్ అకౌంట్ యొక్క మొదటి పేజీ మరియు జరిపిన లావాదేవీలు 12-12-2018 నుండి 11-12-2023

4. రెమిటెడ్

జీ. బ్యాంకు రుణ అకౌంట్ మరియు ఆధార్ నకలు

5. ఆధార్ లోని పేరు మరియు రుణ ఖాతా లోని పేరు వేరుగా ఉన్నది

జీ.బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ, ఆధార్ కార్డు మరియు దానికి అనుగుణంగా పేరు ఉన్న ఓటర్ గుర్తింపు కార్డు కానీ పాన్ కార్డు కాని మరియు వేరే ధృవ పత్రాలు జత చేయాల్సి ఉంటుంది.

6. కుటుంబ సభ్యులను నిర్ధారణ చేయవలసి వుంది

జీ. కుటుంబం అనగా భార్య భర్త మరియు పిల్లల కు సంబంధించి ఆధార్ కార్డులు

ఎ. బ్యాంకు రుణ అకౌంట్ మొదటి పేజీ

ఇ. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ చేసి వుంటే సంబంధించిన వివరాలు

7. కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయ వలసి ఉన్నది ఆధార్ లోని పేరు మరియు రుణ ఖాతా లోని పేరు వేరుగా ఉన్నది

జీ. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు నకలు

ఎ. రుణ ఖాతా మొదటి పేజీ మరియు బ్యాంకు అకౌంట్ నందు ఉన్న పేరు కు సంబంధించిన ఓటర్ ఐడి లేదా పాన్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు నకలు

8. కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయవలసి ఉన్నది మరియు కుటుంబం లో మినహాయింపు లేని ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు

జీ. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు

ఎ. కుటుంబం నందు ప్రభుత్వ ఉద్యోగి వివరాలు మరియు రుణ మాఫీ బ్యాంకు అకౌంట్

9. కుటుంబ సభ్యులను నిర్ధారణ చేయ వలసి ఉన్నది, కుటుంబంలో సర్వీసు పించన్ దారు ఉన్నారు.

జీ. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు నకలు

ఎ. కుటుంబం నందు పదవి విరమణ చేసి పింఛను పొందే వ్యక్తి వివరాలు మరియు బ్యాంకు రుణ అకౌంట్ నకలు

10. కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయ వలసి ఉన్నది, పట్టా పాస్ పుస్తకం లేదు

జీ. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు నకలు

ఎ. బ్యాంకు రుణ అకౌంట్ కు జత పర్చిన పట్టా పాస్ పుస్తకం నకలు (పాత పుస్తకము లేదా కొత్త పుస్తకము నకలు)

రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు రైతు రుణమాఫీ అమలు కాకపోవడానికి ఉన్న కారణాలను బట్టి దానికి సంబంధించిన పత్రాలను అధికారులకు అందచేస్తే రుణమాఫీ వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

# నకిలీ రేషన్ కార్డులపై సర్కార్ గురి...



**వరంగల్, ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి స్కీమ్ కు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లింక్ పెట్టడంతో రేషన్ కార్డు లేని వారు సమస్యలు ఎదుర్కొంటున్నారు. లబ్ధిదారులుగా గుర్తింపు పొందక అయోమయంలో ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రేషన్ కార్డు ప్రామాణికం కాదంటూనే కొత్త రేషన్ కార్డులు త్వరలో ఇస్తామని ప్రకటిస్తుంది. అయితే ఆ రేషన్ కార్డుల ప్రక్రియ ఒక ప్రహసంగా మారే పరిస్థితి కనిపిస్తుంది. బోగస్ యూనిట్లు, కార్డులు తొలగించి నిర్దిష్టమైన కార్డులను కొనసాగిస్తూ కొత్త కార్డులు జారీ చేయనున్నారు.రేషన్ దుకాణం వారీగా ఏరివేత ప్రారంభం కానుండగా నేడో రేపో పౌరసరఫరాల అధికారులు డీలర్లతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలను వివరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబర్ లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ సమయంలోగా ఏరివేతను పూర్తి చేసి కొత్త కార్డులు జారీ చేసే అవకాశముంది. యుద్ధ ప్రతిపాదికన చర్యలుంటేనే సాధ్యమవుతుండగా తదనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ దుకాణాలు, 2.74లక్షల కార్డు దారులు, 8.17లక్షల యూనిట్లున్నాయి. గతంలో 487 రేషన్ దుకాణాలుండగా కొత్తగా 79 ఏర్పాటు చేశారు. కార్డులు, యూనిట్ల ఏరివేతను రేషన్ డీలర్ పరిధిలో చేపట్టనున్నారు. రేషన్ డీలర్లు ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్(ఇ-పాస్) ద్వారా రేషన్ సరుకులను ప్రస్తుతం పంపిణీ చేస్తున్నారు.డూప్లికేట్ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఈకేవైసీ) చేపట్టనున్నారు. అందుకు ఇ-పాస్ మిషన్లోనే ప్రత్యేక సాఫ్ట్ వేర్ అనుసంధానించనున్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యం తీసుకోవాలంటే వేలిముద్ర వేస్తున్నట్లుగానే, రేషన్ దుకాణానికి వెళ్లి వేలిముద్ర వేయాలి.కార్డులో ఎంత మంది ఉంటే అంతమంది వేలిముద్ర వేయాల్సిందే. ఒకవేళ వేలిముద్ర పడకుంటే ఐరిస్ ద్వారా నిర్ధారించనున్నారు. సదరు ప్రక్రియలో పాల్గొనకుంటే కార్డును రద్దు చేయనున్నారు. కుటుంబసభ్యులు వేలిముద్ర వేయకుంటే వారి పేరును కార్డు నుంచి తొలగించనున్నారని సమాచారం.ప్రభుత్వం పలుమార్లు బోగస్ కార్డుల ఏరివేత చేపట్టింది. 2018లో రెవెన్యూ, రేషన్ డీలర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. అనంతరం 2020లో రేషన్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేపట్టడంతో బోగస్ కార్డులను తొలగించారు. ఇందులో ఉద్యోగులూ ఉండటం విశేషం. 2016లోనూ 777 మంది ఉద్యోగుల కార్డులను తొలగించారు.సాంకేతిక పరిజ్ఞానం అనర్హులను పట్టిస్తుండగా తాజాగా ఇ-పాస్తో వేలిముద్రల ద్వారా నిర్ధారణ చేయనున్నారు. డి డూప్లికేట్ తరువాతే కొత్త కార్డులు ఈ నెలలోనే కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండగా అదంతా తప్పుడు ప్రచారమని అధికారులు కొట్టి పారేశారు. కాగా డి డూప్లికేట్ పూర్తయ్యాకే కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని సమాచారం. పెళ్లయిన వారితో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు, నూతనంగా జన్మించిన పిల్లలను కార్డులో చేర్చుకునేలా వెసులుబాటు కల్పించే అవకాశముంది.

# కరీంనగర్ డీసీసీ అధ్యక్ష కోసం పోటీ...

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్ పవర్ కరీంనగర్, ఆగస్టు 21:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిపై ఆసక్తికరమైన పోటీ నెలకొంది. సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పలువురు అధ్యక్ష పదవి దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. డీసీసీ రేసులో పలువురు నేతలు పదవిని ఆశిస్తున్నా ఈ వ్యవహారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్ణయమే కీలకం కానున్నదని తెలుస్తోంది. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనసాగుతున్నారు. ఆయన మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన స్థానంలో త్వరలోనే మరొకరిని నియమించే అవకాశం ఉండడంతో డీసీసీ అధ్యక్ష పదవిపై అందరి దృష్టి పడింది. ఎవరికి ఆ పదవి దక్కనున్నదోనని సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిమితమైన కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రెండు చోట్ల.. బీఆర్ఎస్ మరో రెండు చోట్ల ప్రాతినిధ్యం వహిస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా కరీంనగర్ జిల్లా పరిధిలోనే ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లా రాజకీయాలపై పొన్నం ప్రభాకర్ ముద్ర ఉండటం ఖాయమని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సన్నిహిత అనుచరుడైన కవ్వంపల్లి సత్యనారాయణ టీడీపీ హయాం నుంచే సీఎంతో సత్సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే సుదీర్ఘకాలంగా కవ్వంపల్లి డీసీసీ అధ్యక్షునిగా కొనసాగుతూ వచ్చారు. మానకొండూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ రావడంతో కవ్వంపల్లి ఆ బాధ్యతల నుంచి తప్పుకునేందుకు ఏడాదిన్నర క్రితమే సిద్ధమైనా ప్రత్యామ్నాయ నేత కనిపించక ఆయననే కొనసాగిస్తూ వచ్చారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సూచన మేరకు మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను



చక్కదిద్దుకుంటూనే జిల్లా పార్టీ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నెట్టుకువచ్చారు. అయితే పదవీకాలం ముగిసిన నేపథ్యంలో మరొకరికి ఈ బాధ్యతలు అప్పగించడం అనివార్యమయ్యింది. పీసీసీ చీఫ్ మారిన తర్వాత జిల్లాలకు కొత్త అధ్యక్షుల నియామకం జరగనుండటంతో మరొకరికి ఆ బాధ్యతలు అప్పగించడం తప్పనిసరి అని తేలిపోయింది. పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో డీసీసీ చీఫ్ బాధ్యతలు పెద్దగా ఇబ్బందికరం కాకపోవడంతో పలువురు నేతలు పోటీపడుతున్నారు. మరికొందరు సీనియర్ నేతలు డీసీసీ పదవికి బదులు నామినేటెడ్ పదవులను ఆశిస్తూ ముందే తాము పోటీలో లేమంటూ మంత్రి పొన్నం దృష్టికి తీసుకువెళ్లారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల లోక్ సభ అభ్యర్థిగా బరిలో నిలిచిన వెలిచాల రాజేందర్ రావు తెరపైకి రాగా మరికొందరు నేతలు కూడా రేసులోకి వచ్చారు. సీనియర్ నేతలు ఆకారపు భాస్కర్ రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు కూడా డీసీసీ చీఫ్ బాధ్యతలను ఆశిస్తూ తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు సన్నిహితులుగా ఉన్నవారే డీసీసీ పీఠం కోసం పోటీపడుతున్న నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎవరికి మద్దతునిస్తారోనని పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొన్నది. డీసీసీ పగ్గాలు తనకు దక్కడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు గట్టి ధీమాతో ఉన్నారని తెలుస్తోంది. కరీంనగర్ లోక్ సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతస్థాయి సంబంధాలు కలిగి ఉన్న రాజేందర్ రావు తనకు డీసీసీ బాధ్యతలు అప్పగిస్తే ప్రణాళికబద్ధంగా స్థానిక సంస్థలు, మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికలకు పార్టీ క్యాడర్ ను సన్నద్ధం చేసే బాధ్యత తీసుకోగలుగుతానని ఇప్పటికే ముఖ్య నేతల వద్ద ప్రస్తావించారని తెలుస్తోంది. పార్టీ అధికారంలో ఉన్నందున ప్రతీ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవల్సిన అవసరం ఉందని.. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచేందుకు తనకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సీఎం సన్నిహితుల వద్ద కూడా వెలిచాల రాజేందర్ రావు తనవంతు ప్రయత్నాలు చేశారని చెబుతున్నారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా గతంలో పని చేసిన రాజేందర్ రావు చొప్పదండి అసెంబ్లీ స్థానం నుంచి ఒకసారి.. కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి ఒకసారి ప్రజారాజ్యం పార్టీ పక్షాన, ఇటీవల కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ చేశారు. అంగబలం, అర్థబలం పుష్కలంగా ఉన్న రాజేందర్ రావు తనకు డీసీసీ బాధ్యతలు అప్పగిస్తే పార్టీని బలోపేతం చేసేందు కు తనవంతు కృషి చేస్తానని చెబుతుండగా... పలువురు ముఖ్య నేతలు కూడా ఆయన పట్ల సానుకూలంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది.డీసీసీ అధ్యక్ష పదవిపై కాంగ్రెస్ పార్టీ నేత ఆకారపు భాస్కర్ రెడ్డి గట్టి ఆశలు పెట్టుకున్నారు. యువజన కాంగ్రెస్ నుంచి దశాబ్దాలుగా పార్టీకి సేవలందిస్తూ వచ్చిన ఆకారపు భాస్కర్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరి లోక్ సభ ఎన్నికల వేళ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉత్తర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా, కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షు నిగా, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మున్సిపల్ కౌన్సిలర్ గా సుదీర్ఘ కాలం గా కాంగ్రెస్ రాజకీయాల్లో కీలకంగా పని చేస్తూ వచ్చారు. కుటుంబ సంబంధాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని వీడినా తిరిగి పార్టీలో చేరిన ఆకారపు భాస్కర్ రెడ్డి తనకు అవకాశం ఇస్తే మరింత క్రియాశీలకంగా పని చేస్తానంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారని తెలుస్తోంది. గతంలో పొన్నం ప్రభాకర్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా.. ఆకారపు భాస్కర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా టీడీపీ అధికారంలో ఉన్న కాలంలో అనేక ఉద్యమాలను కలిసి చేపట్టారు. వీరిద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్న నేపథ్యంలో తన అవకాశాలను పరిశీలించాలని భాస్కర్ రెడ్డి కోరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ తనయుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి తోపాటు మాజీ ఎమ్మెల్యేలు ఆరపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్ సైతం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. తెరచాటుగా పార్టీ ముఖ్యనేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో జిల్లా అధ్యక్ష పదవిపై పలువురు నేతలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి జిల్లా నేతల ఆశిస్సులు ఎవరికి ఎక్కువగా ఉంటే వారికే ఆ పదవి దక్కే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది.

# ఆగని విగ్రహ వివాదం

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో మరో రాజకీయ వివాదం రాజుకుంటోంది. అధికార, విపక్షాల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లతో రోజురోజుకూ వేడెక్కుతోన్న రాజకీయంలో ఇప్పుడు రాజీవ్ గాంధీ ఎంటరయ్యారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలన గుర్తులు చెరిపేసేలా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తుండగా, రేవంత్ సర్కార్ మాత్రం తాను చెప్పిందే శాసనం అన్నట్లు దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇంతకీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తాజా వివాదమేంటి? ఈ వివాదానికి రాజీవ్ గాంధీకి సంబంధం ఏంటి?తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయం వాడివేడిగా సాగుతోంది. నిత్యం ఏదో అంశంపై ఇరుపార్టీలు ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడుతున్నాయి. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణంపై కొద్దిరోజులుగా మాటల యుద్ధం జరుగుతుండగా, ఇప్పుడు మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది.సెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే కాంగ్రెస్ ప్రతిపాదనే ఇప్పుడు ఇరు పార్టీల మధ్య చిచ్చు రాజేసింది. సచివాలయంలో తెలంగాణా తల్లి విగ్రహం ఏర్పాటు కోసం అప్పటి బిఆర్ఎస్ సర్కార్ స్థలం కేటాయించింది. అయితే ఇప్పుడు అదే స్థలంలో మాజీ



ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రతిష్ఠించేందుకు కాంగ్రెస్ సిద్ధం అవుతుండటం అగ్గి రాజేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చిన్నచిన్న అంశాలపైనా పెద్ద వివాదం కొనసాగుతోందంటున్నారు పరిశీలకులు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలన గుర్తులను చెరిపేసేలా కాంగ్రెస్ అడుగులు వేయడం వల్లే ఇలాంటి వివాదాలు వస్తున్నాయని గులాబీదళం గుర్రుగా ఉంది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం చేసిన తర్వాత రాష్ట్రం పేరును సూచించే టీఎస్‌ను? టీజీగా మార్చారు. దీనిపై ఇటు కాంగ్రెస్; అటు బీఆర్ఎస్లో విస్తృత చర్చ జరిగింది. చివరికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పట్టుదలే నెగ్గింది. ఇక ఆ తర్వాత రాష్ట్ర చిహ్నం మార్పుపైనా విస్తృత చర్చ జరిగింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలో తొలగిస్తామని స్వయంగా సీఎం రేవంతే ప్రకటించారు. అయితే కాకతీయ తోరణం తొలగించడంపై వరంగల్ జిల్లా నేతల నుంచి? చార్మినార్‌ను తీసేయడంపై ఎంఐఎం నుంచి ఒత్తిడి వచ్చింది. అటు బీఆర్ఎస్ కూడా ఈ అంశాన్ని కోర్టులోనే తేల్చుకుంటామంటూ ప్రకటించింది. దీంతో వెనక్కి తగ్గిన సర్కార్ ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించింది. ఇక ఇప్పుడు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించడం, ఇందుకోసం గతంలో కేసీఆర్ సర్కార్ తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించిన

స్థలాన్ని ఎంచుకోవడమే వివాదమవుతోంది. తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన భావోద్వేగాన్ని రగిల్చితే ఫలితం ఎలా ఉంటుందోనని టెన్షన్ కాంగ్రెస్‌లోనూ కనిపిస్తోంది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాత్రం ఎలాగైనా రాజీవ్ విగ్రహ ప్రతిష్ఠించాలనే నిర్ణయానికే కట్టుబడినట్లు చెబుతున్నారుఐతే మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటుపై రాష్ట్రంలో ఇతర పార్టీలతో సంప్రదించి.. ఏకాభిప్రాయం వచ్చాక రాజీవ్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే బాగుండేదని వాదన వినిపిస్తోంది. కానీ, ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంతోనే బీఆర్ఎస్ ఆందోళన చేస్తోంది. తాము అధికారంలోకి వచ్చాక రాజీవ్ విగ్రహాన్ని తొలగించి.. తెలంగాణా తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ప్రకటన కాక పుట్టిస్తోంది.